
# నీకు ఓ దండం తల్లీ

బి. శివాణి



## పరీక్షలకు చదువుకునే పిల్లల్ని వంటింట్లో వదిలితే—

కరుణ సీనియర్ ఇంటర్ చదువుతోంది. పరీక్షలు దగ్గర పడడంతో ప్రిపరేషన్ హాలిడేస్ ఇచ్చారు. రెండు నెలలు ఖాళీ. కరుణ మమ్మీ హైద్రాబాదు వెళ్ళారు. కరుణ నాన్నగారు ఆఫీస్‌కి, అక్కయ్యలు కాలేజీకి, తమ్ముడు రవి స్కూలుకి వెళ్ళిపోవడంతో మధ్యాహ్నం ఇంట్లో వుండేది కరుణ ఒకత్తే.

ఆ రోజు పొద్దున్నే లేచి (అంటే కరుణ డైరీలో 7 గంటలు) స్నానం వగైరా అన్నీ ముగించుకొని 9 గంటలకి పైపు కెళ్ళింది. నాన్నగారు ఆఫీస్‌కి వెళ్ళే టైముకి ఇల్లు చేరుకుంది. కరుణ అక్కయ్య తోటకూర పులుసు చేసింది. అరటికాయ కూర చేస్తానంటే మిగిలిపోతుందని అరకాయ చేయమంది. (ఇదేదో అరకోడి కూరలావుందే) మిగిలిన అర కాయ ఏం చెయ్యను" అన్నాను.

"మధ్యాహ్నం బజ్జీలు చెయ్యి" అంది అక్కయ్య.

"ఎవరి ముక్కులోకి "అన్నా, "నువ్వు రవి తినండి చాలు" అంది.

పైపు నుంచి వచ్చేసరికి అక్కయ్య తోటకూర పులుసుతో యుద్ధం చేస్తోంది.

ఇక నేను చేసినకూర నూనె ప్రభావమో ఏమో చేదు విషం.

అక్కయ్య చేసిన పులుసు రుచి వర్ణించలేం. "కరుణా పులుసు రుచి చూడవే" అని చేతిలో పోసింది. ఒకసారి కళ్ళు చికిలించి "పులుపే పులుపు" అన్నాను. పులుసులో బెల్లం వేసి మళ్ళీ స్టౌ మీద పెట్టింది. కాసేపయాక రుచి చూసి "అక్కా పులుసు బ్రహ్మండం. వచ్చేది శ్రీరామనవమి. వేరే పానకం అక్కర్లేదు" అన్నాను నవ్వుతూ. మళ్ళీ దాన్ని ఏమి మరమ్మతు చేసిందో ఒక చిన్న కప్పులో పులుసుపోసి డైనింగ్ టేబుల్ మీద నాన్నగారి పక్కన పెట్టింది.

"నాన్నగారు మీరు పులుసు పోసుకుంటే వేరేగా ఉగాది పచ్చడి మళ్ళీ తినక్కర్లేదు" అన్నారు.

"చేదుగా అయిందా? ఎందుకు అవదు? కల్తీ నూనె వల్ల అయితే అవవచ్చును. అన్నారు నాన్నగారు. ఎపుడు అమ్మ వంటకాలకి వంకలు పెట్టే నాన్నగారు మేము చేసే వంటకి వంక లేదంటారు. ఒకపూట అన్నం ముద్దవుతుంది. రెండో పూట మేకులే. ఒకసారి కూర ఉప్పుమయం ఇంకోసారి కారానికి ప్రతిబింబం.

"అదికాదు నాన్నగారు. ఇది అల్ట్రా మోడరన్ ఉగాది పచ్చడి. ఐ మీన్ ఇందులో వేపపువ్వు వుండదు. ఒకవైపు పుల్లగా, గొంతులో దిగితే తీపి, కడుపులో కెళితే వగరు. ఇలా అన్ని రుచులు- అంటే అష్ట రుచులు తగుల్తాయి" అన్నాను ఉపన్యాస ధోరణిలో. "నువ్వు చెయ్యరాదు" అని అక్కయ్య అక్కడినుంచి వెళ్ళిపోయింది.

"హాస్ ఎంతసేపు చేసేస్తాను చూడు" అనుకున్నాను.

మధ్యాహ్నం నవల చదువుతూ కూర్చున్నా. రవికి ఒంటిపూట స్కూలు కావడంతో పన్నెండు గంటలకే వచ్చేశాడు. కాసేపయాక మామిడికాయ ఉప్పుకారంతో హాయిగా తిన్నాం. కేరమ్స్ ఆడుతుంటే, "కరుణక్క డ్రింక్ త్రాగుదామా" అన్నాడు రవి. మనం ముందే రడీ, డ్రింక్‌సీసా చూసేసరికి నీరసం వచ్చింది ఇద్దరికి. సీసా మూతి చుట్టూ చీమలు చేరాయి. అందులో ఒక చీమ రిసెప్షన్‌లో తిరిగే పెళ్ళికొడుకులా హడావుడిగా అన్ని చీమల దగ్గర చేరి, ఒకదాని దగ్గర నిలవకుండా తిరుగుతోంది. చీమల్ని చూశాక డ్రింక్ త్రాగాలనిపించలేదు. "బజ్జీలుచెయ్యి తిందాం" అన్నాడు రవి.

మూడయింది. ఇక మొదలయింది అసలు పార్సు.

పొద్దున్న మిగిలిన అరటికాయ అర భాగం ముక్కలు తరిగాను. అంతట్లోనే దొండకాయలు తరిగితే ఏకంగా పని అవుతుందని మళ్ళీ కత్తిపీట తీశాను. "వగల రాణివినీవే.." అని పాడుతూ తరుగుతుంటే మధ్యలో ఆటంకం కలిగింది. వేలు కస్సున తెగింది. కోపంగా కత్తిపీటని ఒక తాపు తన్నాను. ఆ విసురుకు ఎదురుగా వున్న నీళ్ళగిన్నె కాస్తా దొర్లింది వంటింట్లో మధ్యలో డైనింగ్ టేబుల్ అటువైపు వంటకి, ఇటువైపు ఖాళీ. చేతికి తడిగుడ్డ చుట్టుకొని వంటింట్లోకి వచ్చి చూస్తే ఇటువైపంతా పావనమయింది.

"ఇక అటు కూడా దొర్లకపోయారా" అని నీళ్ళమీద అరిచాను. మిగిలిన దొండకాయలు తరిగి, బూర్లెమూకుడు స్టౌమీద పెట్టి అరటికాయ ముక్కలు వేశాను. సెనగపిండి పల్చనయి ఒక్కదానికి పిండి అంటలేదు. మొత్తం అన్ని ముక్కలు ఒకసారి వేసేశాను. మిగిలిన ఆ సెనగపిండి చారుని ఆ ముక్కల్లాంటి బజ్జీలమీద పోసేశాను. స్టౌ మీదకి వంగి వాటిని కదిపాను. ఒక్కసారి భుయ్ మనడంతో ఒక్క గంతు (వెనక్కి) గెంతాను. దాంతో అక్కడ పెట్టిన నూనెగిన్నె ఒరి

## సాలార్‌జంగ్ మ్యూజియం వింతలు



నవాబ్ యూసుఫ్ అలీ ఖాన్
మూడవ సాలార్‌జంగ్ (1889 1949)

భూతద్దంలోంచి చూస్తేగాని గోచరించని కళాకృతుల దగ్గర్నుంచీ ముప్ఫయిమంది మోస్తేకాని కదలని శిల్పాలదాకా నలభై మూడు వేలు. చిన్న తాయెత్తులో అమర్చిన ఖురాన్ వ్రాత ప్రతులు మొదలు మనిషి బరువున్న అచ్చు పుస్తకాలూ- యాభై వేలు మ్యూజియంలోని విశేషాలైతే వాటన్నింటినీ సేకరించిన మూడవ సాలార్‌జంగ్ వింతల్లో వింత!

నోరు తిరగని పేర్లున్న వస్తువులూ- (ఉదాహరణ : నెట్‌సుకే జపాన్‌వాళ్ళు వేసుకునే దంతపు బెల్ట్ బకిల్స్) వుచ్ఛరించ గల్గినా తప్పులు పలికే సందర్భాలున్న సామగ్రి- (ఉదాహరణ: JADE - జేడ్‌ని - చాలామంది "జడే", "జాడే" అంటారు) మనస్సూహించలేని వస్తువైవిధ్యంలో, మనిషి మలచగల్గిన వాటినన్నింటిని ఒకే ఒక వ్యక్తి సమీకరించాడంటే వింత కాక మరేమిటి?

అయితే వాస్తవమేమంటే, ఈ సాలార్‌జంగ్ అంత విశిష్టమైన వాడేమీకాదు: చదువుకున్న చదువు సీనియర్ కేంబ్రిడ్జి, కొన్న పుస్తకాలు మాత్రం పది డాక్టరేట్‌లకు సరిపడా! తన కుటుంబం - సాలార్‌జంగ్ వంశం - భాగ్యనగరంలోని 'బడా' వంశాల్లో వొకటి మాత్రమే, అయితే తను యేర్పరచిన సాలార్‌జంగ్ మ్యూజియం తన కుటుంబాన్ని శాశ్వతం చేసింది, మిగతా పెద్ద కుటుంబాల్ని జనం యెప్పుడో- వేరే చెప్పాలా- మరచిపోయ్యారు.

అసలు సాలార్‌జంగ్ కుటుంబ సభ్యులకు వేరే పేర్లున్నాయి. "సాలార్‌జంగ్" అనేది కుటుంబానికి నిజాంలు యిచ్చిన బిరుదు. నవాబ్ తురాబ్ అలీఖాన్ (క్రీ.శ. 1802-1883) మొదటి సాలార్‌జంగ్. నవాబ్ లాయఖ్ అలీఖాన్(1862-1889) రెండవ సాలార్‌జంగ్. మూడవ సాలార్‌జంగ్, నవాబ్ యూసుఫ్ అలీ ఖాన్ (1889-1949). వీళ్ళందరూ- వీరి పూర్వీకుల్లో యింకో యిద్దరూ- నిజాం రాజులకు వంశానుగతంగా ప్రధానులు.

అంతా విన్నాక, అందరికీ వొక ప్రశ్న అడగాలనిపిస్తుంది. ఆజన్మాంతమూ పెళ్ళి చేసుకోకుండా, ప్రధాన మంత్రి పదవికి కూడా రాజీనామా యిచ్చి, తన 450 గ్రామాల జమీలోని కోట్లాది ఆదాయాన్ని దాదాపు ముప్ఫయి సంవత్సరాలూ ఖర్చు పెట్టి యెందుకు యింత సామాను జతచేసినట్టు? ఆ రోజుల్లోని రాచరికం మరి ఆయన్ని అంతకన్నా యేమీ చేయినివ్వలేదేమో! ఆయనకున్న ధనం, ఆ విధంగా వెచ్చిస్తేగాని సద్వినియోగం కాదనుకున్నాడో యేమో! లేకపోతే ఈ 'ఆర్ట్'ల అంతం చూద్దామనుకున్నాడో? ఏది యేమైతేనేమి, చివరకు, నలభై మూడు వేల కళాఖండాల్ని (బంధువులు 'తిన'గా మిగిలినవి) జాతికి యిచ్చి తనని మరచిపోవద్దని చెప్పి మరణించాడు మహానుభావుడు 1949 లో.

—బి. కోటయ్య

గింది. నూనె క్రితం రోజునే తెప్పించారు. "బుద్ధి తక్కువ పనులు- వెంటనే దాన్ని తీసి షెల్ఫ్‌లో పెటకూడదు" మమ్మీ మాటలు నేనే అనుకున్నాను. స్టౌ ఆర్పేసి, నూనె గిన్నెలోకి ఎత్తి, అక్కడంతా సర్ఫ్ రాసి కడిగాను. అంతా కడిగి చూసుకుంటే ఏముంది? పరికిణీ అంచు నూనెలోదేకి, పళ్ళన్నీ బయట పెట్టి నవ్వుతున్నట్లు అనిపించింది నాకు. మనసులో ఏడుస్తూ బట్టలు మార్చుకొన్నాను. నడుం బిగించి మళ్ళీ కదనరంగంలోకి (అదే వంటింట్లోకి) అభిమన్యుడు పద్మవ్యూహంలో ప్రవేశించినట్టు ప్రవేశించాను. స్టౌ వెలిగించాను. వేగినవి అనుకుని అవి తెచ్చి డైనింగ్ టేబుల్ మీద పెట్టి "రవీ బజ్జీలు తిను" అని పిలిచింది. అంతకుముందే "బజ్జీలు అయ్యాయా" అంటూ వచ్చి తను వలకబోసిన నూనెలో కాలు వేశాడు.

"అయ్యో పడతావురా, నూనెలో కాలు వెయ్యకు" అంటూనేవున్నా జర్రుమన్నాడు రవి. డైనింగ్ టేబుల్ పట్టుకొని నిలదొక్కుకున్నాడు.

"ఎలా వలకపోశావు? ముందే చెప్ప కూడదు? నీళ్ళనుకున్నా" అంటూ అక్కడి నుంచి జారుకున్నాడు.

అందుకనే మళ్ళీ పిలిచింది తను. రవి వచ్చి రెండు బజ్జీలు తీసుకొని వెళ్ళిపోబోతుంటే అవి చాలా చక్కగా వుంటాయనే ధీమాతో "ప్లేట్లో పెట్టుకొని వెళ్ళు" అన్నాను. "తర్వాత తింటాలే" అని వెళ్ళిపోయాడు. దొండకాయలు వేగుతుంటే మమ్మీ చేసేట్టే దానిమీద ఒక పళ్ళెం మూత వేశాను. బియ్యం కడిగి కుక్కర్ పెట్టాను. టేబుల్ మీద నుంచి ఒక బజ్జీ తీసుకొని చిన్న ముక్క కొరికాను. అబ్బా కడుపులో దేవేసింది. డోకు వచ్చినంత పనయింది. నూనె వలకపోసి వెంటనే స్టౌ ఆర్పానుగా, ఇల్లు కడిగి వచ్చేసరికి

అందులో వున్న బజ్జీలు హాయిగా నూనెలో ఊరాయి. "వెనకటికి కృష్ణరాయలు ప్రతి రోజు అర వీశెడు నూనె తాగేవాడట. అలాగా ఈనాడు ఈ బజ్జీలు మనహయాంలో ఆరు గరిటెల నూనె తాగేయన్నమాట" అనుకున్నా.

పక్కనించి ఒక పే గోల. కూర ముక్కలమీద వేసిన మూత తీయడానికి శత విధాలా ప్రయత్నం చేశాను. ఎంతకీ రాదు. ఇదేదో టైట్ ఫిట్టింగ్‌లా వుందే అనుకొని ఒక చేత్తో అట్లకాడ, ఒక చేత్తో పట్టకారు పట్టుకొని మూత తీశాను. చూస్తే ఏముంది. ముక్కలు కులాసాగా కబుర్లు చెప్పుకుంటున్న అమ్మలక్కల్లా గోల గోలగా అరుస్తున్నాయి. క్రింద వున్న ముక్కలు మాడుతున్నాయి. పైన వున్నవి కసికందకుండా ఎండ కన్నెరగని రాజ కుమార్తెల్లా వున్నాయి. హరిలో రంగ హరీ అనుకుంటూ ఇంత ఉప్పు పడేశాను. గబగబా నాలుగుసార్లు కూర అటు యిటు కలిపాను. ఎంత చేసినా ఆ కూర సముదాయంలో మాడిపోతున్న కూర ముక్కలు (అమ్మలక్కలు) ఎక్కువవుతున్నాయి. దాంతో విసుగెత్తి కారం చల్లి స్టౌ ఆర్పేశాను. బూర్లె మూకుడు కిందకి దించి ఒక గిన్నెలోకి తీశాను. అంతసేపు చేతిలోవున్న పట్టకారుని దూరంగా జరిపాను (నిజానికి విసిరింది). అది వెళ్ళి పులుసుగిన్నె మీద పడింది. చచ్చానురా అనుకొని గబగబా మళ్ళీ ఇల్లు కడిగాను.

ఇప్పుడు కూర రుచిచూసి చెప్పేదెవరు అనుకున్నా. రవిని పిలుస్తే? వాడా? బజ్జీలు పట్టుకెళ్ళి మళ్ళీ ఇటువైపు చూశ్చేదు. అక్కయ్య వచ్చేసరికి పని అయిపోవాలి. ది గ్రేట్ కరుణ అనాలి.

ఎంతసేపటికి విజిల్ రాదే. అయిదు నిమిషాలు, పదిహేను, ఇరవై, ఇరవై ఐదు. ఊహు రావడంలేదేమిటి? తీరా వంగొని స్టౌ కిందకి చూస్తే ఏముంది. స్టౌవ్ వెలగడంలేదు. కూరదించి స్టౌ ఆర్పేశాను. ఖర్మ. అనుకొని మళ్ళీ వెలిగించాను.

చాలసేపయాక విజిల్ వచ్చింది. ఒక్కసారి కయ్‌మని అరిచింది. నీకేమి వచ్చిందే మాయరోగం అనుకుంటూ వెంటనే ఆపేశాను. నాకు తెలుసు అన్నం ముద్దయినా అయి వుండాలి, లేకపోతే మెతుకులయినా అవ్వాలి. ఇంతట్లో అక్కయ్య వచ్చేసింది. డైనింగ్ టేబుల్ క్రింది భాగం తప్ప వంటిల్లంతా తడి తడి. మధ్యలో నడుం బిగించి రుద్రమదేవి ఫోజులో నుంచున్న కరుణని చూసి "ఏమిటి వంట చేసేశావా? అయితే జనరల్ హాస్పిటల్‌లో బెడ్స్ ఖాళీగా వున్నాయేమో ఫోన్ చెయ్యి" అంది అక్క. "నీకు ఓ దండం తల్లీ" అని వంటింటికి నమస్కారం చేసి అక్కడి నుంచి పరిగెత్తాను. ★


గెల్చుకోండి! బహుమతి మొత్తం **1850-00** గెల్చుకోండి!!


## శ్రీ విజ్ఞాన సాహిత్య పజిల్స్, (నెం-1) రిజిష్టర్డ్. నరసరావుపేట-522 601.

ముగింపు తేది : 30-4-77 కీ సొల్యూషన్ : 6-5-77 (ఆంధ్రజ్యోతి శైలిలో)

ఆల్ కరెక్టు : 1000 రూ॥; ఒక తప్పుకు : 500 రూ॥; రెండు తప్పులకు : 350రూ॥.

ఎంట్రీ ఒకటికి : 1 రూ॥, రెండు ఎంట్రీలకు : 2 రూ॥.

దేశ భాషలందు తెలుగులెస్స



ఆధారాలు :

అడ్డం

1. ఇది మా సంస్థ పేరు.
2. నివాస యోగ్యమైనది.
3. మన్మధుని భార్య.
4. ఆడు తాబేలు.
5. మంచి చెడ్డలను తెలుపుచు వైదిక కర్మలను చేయించు ఆచార్యుడు.
6. ఆకాశము.
7. ఒక అందమైన పక్షి.
8. బెజ్జము.
9. దేవతలు. వీరు కలసి అమృతము కొరకు పాలసముద్రమును మధించారు.
10. వ్యభిచారము చేయు ఆడది.
11. ఇది సుఖమెరుగదంటారు.
12. పూర్వము త్వరితగతిని వార్తలందజేయుటకు వార్తాహరులకు ఇదికూడా తోడ్పడేది.

నిలువు

13. మంచు.
14. భార్యా భర్తలలో నొకరు.
15. భాగ్య భోగ్యాలను, రాజ్య కాంక్షను విడనాడి అడవులకు వెళ్ళి జ్ఞానియై ప్రజామన్నన పొందిన ఒక రాజుకొడుకు.
2. ఇల్లాలు.
16. కోతి.
17. ముఖము, శిరము తక్క దక్కిన దేహమునందుగల వెంట్రుక.
18. నవరసములలో నొకటి.
19. ఒక నక్షత్రం పేరు.
20. అర్జునుని భార్య.
21. ఇది హిందువుల పవిత్రమైన జంతువు.
22. ఇది కాటువేస్తే మరణం తప్పదంటారు.

నిబంధనలు : 1. తెల్లకాగితముపై నలు చదరముగ గళ్ళు గీసిగాని, అడ్రసు వ్రాసిన 25 పైసల కవరు మాకు పంపి అచ్చు వేసిన ఎంట్రీలు తెప్పించుకొనిగాని పూర్తిచేసి పంపవచ్చును. 2. ఒకరు రెండు ఎంట్రీలకు మించి పంపరాదు. ఎంట్రీలతోపాటు M. O. కట్టిన రసీదుగాని, క్రాస్ చేయని I.P.O. గాని తప్పక జతచేయాలి. 3. M.O. రసీదుగాని, I.P.O. గాని జతచేయని, ముగింపు తేదీ తరువాత వచ్చు ఎంట్రీలు ఎంతమాత్రమూ పరిశీలింపబడవు. 4. స్థానిక వైశ్య బాలమిత్ర గ్రంథాలయములో సీలుచేసి వుంచబడి (పెద్దల సమక్షమున తెరువబడు)న కీ సొల్యూషన్‌తో సరిపోలని ప్రతిగడి అక్షరము ఒక తప్పుగా ఎంచబడును. 5. ఒకరు కంటె ఎక్కువ మంది విజేతలున్న బహుమతుల సొమ్మును సమముగా పంచబడును. పజిల్‌కు సంబంధించిన ప్రతి విషయం మేనేజ్‌మెంట్ వారిదే తుది నిర్ణయం ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. 6. M. O.లు, క్రాస్ చేయని I. P. O.లు, కూపన్లు విజేతల లిస్టుకు తదుపరి పజిల్‌కు 25 పైసల పోస్టు బిళ్ళలు ఈ అడ్రసుకే పంపండి.

మేనేజర్, శ్రీ విజ్ఞాన సాహిత్య పజిల్స్, పాతూరు, నర్సరావుపేట-522601.